క్లుప్తంగా

నియామకం



సిరిసిల్లటౌన్: జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సిరిసిల్లకు చెందిన వెంగళ అశోక్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు సంగీతం శ్రీనివాస్, డీసీసీ మాజీ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణగౌడ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాస్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థిని ఉన్నత చదువుకు ఆర్థికసాయం



శివానికి చెక్కు అందిస్తున్న వికాస్‌రావు

వేములవాడ: పట్టణంలోని 20వ వార్డుకు చెందిన గోగికార్ ప్రహ్లాద్ మృతిచెందగా కూతురు శివానికి ఫార్మసీలో సీటు వచ్చింది. నిరుపేద కుటుంబం కావడంతో డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు–దీప దంపతులు మంగళవారం శివానికి రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, వెంకటేష్, అమానుల్లా ఖాన్, అన్నారం శివ ,ఆల్గం సాయికృష్ణ, పృథ్వీ, గుగ్గిల్ల రంజిత్, దాము, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

ఎల్లారెడ్డిపేట (సిరిసిల్ల): మండలంలోని రాచర్ల బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం ఏర్పాటు చేయనున్నట్లు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వరుస కృష్ణహరి మంగళవారం తెలిపారు. ప్రమాణ స్వీకారానికి టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

ఆశావర్కర్ల ముందస్తు అరెస్టు

చందుర్తి: జిల్లా కేంద్రంలోని మంత్రి కేటీఆర్ క్యాంపు కార్యాలయాన్ని మంగళవారం ఆశావర్కర్లు ముట్టిడిస్తారన్న ముందస్తు సమాచారం మేరకు ఆశావర్కర్లను ముందస్తుగా అరెస్టు చేసి మండల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆశావర్కర్లు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. సిర్రం గాయత్రి, బైరి లత, మానుపాటి రేణుక, సుంకపాక లక్ష్మి, కత్తి మమత ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్‌లో చేరిన యువకులు

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలం జవారిపేట, సోమారంపేట గ్రామ యువత మంగళవారం కాంగ్రెస్ నాయకులు జెట్టి మల్లేశం, యశ్వంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారయణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ నాయకులు అంతగిరి వినయ్ కుమార్, పసుల వెంకటి, కరివేద స్వప్న, మామిడి నరేశ్‌చ, జమాల్, సురేందర్ రెడ్డి, రమేశ్, తిరుపతి, వీరేశం, స్వామి, సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'హామీలు నెరవేర్చని బీఆర్‌ఎస్'



మాట్లాడుతున్న శంకర్

సిరిసిల్లటౌన్: వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు రాష్ట్రంలోని నిరుద్యోగులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ అన్నారు. మంగళవారం సిరిసిల్లలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల మహాసభలో మాట్లాడారు. నిరుద్యోగుల హక్కులను పాలక ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని మండిపడ్డారు. ఉపాధి లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నా..పట్టించుకోవడం లేదన్నారు. బీఆర్‌ఎస్ ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏఒక్కటి నెరవేర్చలేదన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, నాయకులు భాస్కర్, రంజిత్‌కుమార్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పార్క్ నిర్మాణమెప్పుడో ?

- చిల్డ్రన్స్ పార్క్ కోసం రూ.50 లక్షలు మంజూరు
- ఏళ్లు గడిచినా ముందుకుసాగని పనులు
- శాఖల మధ్య సమన్వయ లోపం
- నిర్మాణం పూర్తయితే మరింత ఆహ్లాదకరం



చిల్డ్రన్స్ పార్క్‌కోసం కేటాయించిన స్థలం ఇదే..

ముస్తాబాద్: పట్టణంలో నిర్మించ తలపెట్టిన పిల్లల పార్క్‌కు సమస్యలు వచ్చి చేరాయి. 2017లో వరదలకు పెద్ద చెరువుకు గండిపడి కట్ట తెగిపోయింది. మంత్రి కేటీఆర్ పెద్ద చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా రూ.6 కోట్లతో అభివృద్ధి చేశారు. ఈనేపథ్యంలో ట్యాంక్‌బండ్ కింద ఉన్న మూడెకరాల స్థలంలో పిల్ల పార్క్‌ను నిర్మించేందుకు అప్పుడే నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు నీటిపారుదలశాఖ, టూరిజం, రెవెన్యూశాఖ అధికారులతో మాట్లాడి చిల్డ్రన్స్ పార్కును నిర్మించాలని ఆదేశాలు జారీచేశారు. మినీ ట్యాంక్‌బండ్ పనులు పూర్తిచేసినా ఇప్పటికీ చిల్డ్రన్స్ పార్కు అతిగతీ లేదు. పనులు చేసినా నిధులు సకాలంలో చెల్లించడం లేదనే కారణంతోనే కాంట్రాక్టర్లు పనులు నిలిపివేసినట్లు తెలిసింది.

ఎంపీపీ చొరవతో పనులు ప్రారంభం

ఇరవై రోజులక్రితం ఎంపీపీ జనగామ శరత్‌రావు చొరవతో చిల్డ్రన్స్ పార్క్ పనులు ప్రారంభించారు. పెద్ద చెరువు కట్టకింద ఉన్న మూడెకరాల నీటిపారుదలశాఖ, రెవెన్యూ భూములను సేకరించారు. రత్నాల కుంట ఎకరం వరకు ఉండడంతో దాని పూడ్చివేత పనులు చేపట్టారు. ఇందుకు మంత్రి కేటీఆర్ పీఎస్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు రూ.10లక్షల వ్యయంతో కుంట పూడ్చివేత పనులు ప్రారంభించారు. అరఎకరం వరకు పూడ్చివేత పనులు పూర్తిచేయగా చిల్డ్రన్స్ పార్క్‌పనులు తామే చేస్తామని కొందరు పేర్కొనడంతో అప్పటి వరకు సొంత నిధులతో పనులు చేసిన ఎంపీపీ ఎలాగైనా పార్క్ నిర్మించాలన్న నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదావేశారు. ఎంపీపీ పనులు విరమించుకున్నా ఎవరు పనులు చేపట్టేందుకు ముందుకు రాలేదు. రత్నాలకుంట పూడ్చివేత పనులు నిలిచిపోయాయి. నాలుగెకరాలు సేకరించి, టూరిజం శాఖకు అప్పగించేందుకు చేసిన ప్రయత్నాలు మరోసారి విఫలమయ్యాయి.

రూ.50 లక్షలు కేటాయింపు

టూరిజం, నీటి పారుదలశాఖ, రెవెన్యూశాఖల సమన్వయంతో పనిచేసి స్థల సేకరణ పూర్తిచేస్తే ఐదేళ్ల క్రితమే పనులు మొదలుపెట్టేవారు. ఇప్పటికే మంత్రి కేటీఆర్ టూరిజం శాఖ ద్వారా పార్క్ నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు చేయించారు. మండలకేంద్రంలో చక్కటి ఆహ్లాదకర వాతావరణానికి చిల్డ్రన్స్ పార్క్ వేదికగా నిలిచేది. టూరిజం శాఖ అధికారులు ఈ విషయంలో చొరవ తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సందర్శకులకు కేంద్రంగా..

ముస్తాబాద్ మినీ ట్యాంక్‌బండ్ నీటితో ఎప్పుడూ కళకళలాడుతోంది. దాని గట్టునే పోచమ్మ, పెద్దమ్మ ఆలయాలు ఉన్నాయి. గట్టునే ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాన్ని టీటీడీ రూ.1.20 కోట్లతో పునర్నిర్మాణం చేస్తోంది. ట్యాంక్‌బండ్ కింద చిల్డ్రన్స్ పార్క్ నిర్మిస్తే ఇది టూరిస్ట్ స్పాట్ అవుతుందని పట్టణవాసులు తెలుపుతున్నారు. ట్యాంక్‌బండ్‌లో బోటు పడవలు ఉంచినట్లయితే అది సందర్శకులను ఆకర్షిస్తోంది. ఇదిలా ఉండగా రత్నాలకుంట ముస్తాబాద్ మురుగునీటి కేంద్రంగా మారింది. పట్టణంలోని మురుగునీరంతా ఇందులో చేరి దోమలు, ఈగలు వ్యాపిస్తున్నాయి. దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో సమీప ఎస్సీకాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుంటను పూడ్చివేసి పార్క్ నిర్మిస్తే వారికి బాధలు తప్పుతాయి.

పార్క్ నిర్మాణం చేపట్టాలి



పెద్ద చెరువుకింద ఉన్న కుంటను ముందుగా పూడ్చివేయాలి. కుంటలో మురుగు నీరు చేరడంతో ఎస్సీ కాలనీ వాసులు రోగాలబారిన పడుతున్నారు. పార్క్‌ను వెంటనే నిర్మిస్తే.. మండలవాసులకు ఆహ్లాదం పంచే కేంద్రంగా మారుతుంది. అధికారులు చొరవ తీసుకోవాలి.
– మాదూరి కిషన్, ముస్తాబాద్

నిర్లక్ష్యం వీడాలి



టూరిజం శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడాలి. మంత్రి నిధులు మంజూరు చేసినా పనులు ఎందుకు చేపట్టడం లేదు. అందరికీ ఉపయోగపడే పనులు వెంటనే పూర్తి చేయాలి. మండలానికి మంజూరైన పార్క్‌ను పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులదే.
– యెల్ల బాల్‌రెడ్డి, ముస్తాబాద్

స్థలాన్ని అప్పగించాం



మినీ ట్యాంక్‌బండ్ కింద ఉన్న రెండెకరాల నీటి పారుదల శాఖ భూములను టూరిజం శాఖ వారికి అప్పగించాం. రత్నాలకుంటను పూడ్చివేసేందుకు ఉన్నతాధికారులు అనుమతులు ఇచ్చారు. తమ శాఖ నుంచి పార్క్ నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తాం.
– వంశీకృష్ణ, ఏఈ, నీటిపారుదలశాఖ

ప్రభుత్వం హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి



మాట్లాడుతున్న సీపీఐ పట్టణ కార్యదర్శి రవి

సిరిసిల్లటౌన్: సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వం వెంటనే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి కోరారు. సిరిసిల్ల కార్మిక భవనంలో మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, జాండీస్ వంటి సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయన్నారు. ప్రజలకు వైద్యం అందించడంలో జిల్లా యంత్రాగం విఫలమవుతోందన్నారు. మంత్రి కేటీఆర్ వెంటనే స్పందించి సిరిసిల్లలోని కార్మిక వాడల్లో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయించి పేదలకు మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలని కోరారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు సామల మల్లేశం, మంచికట్ల రమేశ్, అజ్జ వేణు, మంత్రి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న గౌడ సంఘం నాయకులు

ముస్తాబాద్: మండలంలోని మోహినికుంటలో వృద్ధులకు గౌడ సంఘం నాయకులు మంగళవారం అన్నదానం చేశారు. రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్‌రావు ప్రారంభించిన కార్యక్రమాన్ని నిత్యం కొనసాగించేలా చేయడం అభినందనీయమని వృద్ధులు పేర్కొన్నారు. గౌడ సంఘం నాయకులు మెరుగు యాదగిరిగౌడ్, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్‌రావు, రఘుపతి గౌడ్, వెంకట్ గౌడ్, కిషన్, పర్శగౌడ్, లింగంగౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి



తహసీల్దార్‌కు వినతపత్రం అందజేస్తున్న నాయకులు

బోయినపల్లి: మండలకేంద్రంలో ఆధార్‌కేంద్రం ఏర్పాటు చేయాలని తహసీల్దార్ పుష్పలతకు బీజేపీ మండల నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. బోయినపల్లిలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో ప్రజలు ఇతర మండలాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, నాయకులు ఉదారి నర్సింహచారి, ప్రభు, శ్రీనివాసరెడ్డి, రాజూరి కిరణ్, కల్యాణం అనీల్ తదితరులున్నారు.

నేడు కులవృత్తులకు యంత్రాల పంపిణీ

వేములవాడ రూరల్: వేములవాడ మండలంలో పలు గ్రామాల్లోని కులవృత్తులకు బీజేపీ నాయకుడు డా.చెన్నమనేని వికాస్‌రావు బుధవారం యంత్రాలు పంపిణీ చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రూరల్ మండలంలోని ఫాజుల్‌నగర్, వట్టెంల, నమిలిగుండుపల్లి, ఎదురుగట్ల, బొల్లారం, మర్రిపల్లి గ్రామాల్లో ఉన్న కుమ్మరి కులస్తులకు కుండలు తయారీచేసే ఎలక్ట్రికల్ యంత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నుంచి పెద్దఎత్తున పార్టీలో చేరికలు ఉంటాయని తెలిసింది.

ఏఎంసీ డైరెక్టర్‌కు సన్మానం



బైరి రమేశ్‌ను సన్మానిస్తున్న నాయకులు

తంగళ్లపల్లి: మండలంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బైరి రమేశ్ మంగళవారం సిరిసిల్ల ఏఎంసీ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు రమేశ్‌ను ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, సర్పంచ్ బైరి శ్రీవాణి, ఎంపీటీసీ సిలివేరి ప్రసూన, నాయకులు వేణుగోపాల రావు, నర్సయ్య, శ్యాగ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ బాటిళ్ల పంపిణీ



ఎల్లారెడ్డిపేట: విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని నారాయణపూర్ ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం అరుణ పేర్కొన్నారు. మండలంలోని నారాయణపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మిట్టపల్లి ప్రశాంత్–సునీత దంపతుల కొడుకు పుట్టినరోజును స్కూల్‌లో నిర్వహించారు. అనంతరం 150 మంది విద్యార్థులకు వాటర్‌బాటిల్స్ పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ఉపాధ్యాయుల నిరసన

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యంతర భృతి (ఐఆర్) కేవలం 5శాతం ప్రకటించడంపై మండిపడ్డారు. కనీసం 20శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు

✦విరాళాల వెల్లువ

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): మండలంలోని బండలింగంపల్లిలో వైకుంఠరథం కొనుగోలుకు విరాళాలు వెల్లువలా వస్తున్నాయి. నాలుగు రోజుల్లో రూ.2.50 లక్షలు జమకాగా మంగళవారం ఒక్కరోజే మరో రూ.50 వేల వరకు పోగయ్యాయి. గ్రామంలో వైకుంఠరథం లేక చివరి అంకంలో మృతదేహాలను శ్మశానవాటికకు తరలించేందుకు ఇటీవల ఓ కుటుంబం పడ్డ ఇబ్బందిని చూసిన గ్రామస్తులు సొంతంగా గ్రామానికి వైకుంఠరథం కొనుగోలు చేయాలని నిర్ణయించారు.

✦ఈ పంచాయతీ ఆపరేటర్లకు సంఘీభావం

తంగళ్లపల్లి: తమ డిమాండ్లను నెరవేర్చాలని నిరవధిక సమ్మెకు దిగిన తెలంగాణ ఈపంచాయతీ ఆపరేటర్లకు ఇల్లంతకుంట మండల పంచాయతీ కార్యదర్శులు మంగళవారం సంఘీభావం తెలిపారు. ఇక్కడ కార్యదర్శులు చంద్రశేఖర్, తిరుపతి, బాలరాజు, అలీ తదితరులు పాల్గొన్నారు.

✦రైతులకు అవగాహన

చందుర్తి: పశుపోషణలో మెళకువలపై బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల జిల్లెల్లలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మంగళవారం మండలకేంద్రంలో రైతులకు కల్పించారు. పాడి పరిశ్రమలో గేదెలు, గొర్రెల పెంపకం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై వివరించారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఆకాంక్ష, నేహా, నవ్యశ్రీ, పద్మ, రైతులు పాల్గొన్నారు.

✦కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయింపు

తంగళ్లపల్లి: మండలంలోని చిన్నలింగాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు కోసం మంగళవారం రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. గ్రామంలోని జొన్న బండ వద్ద ప్రభుత్వ భూమిని సర్వేచేసి హద్దులు చూపించి గ్రామస్తులకు అప్పగించారు. ఇక్కడ సర్పంచ్ మాసిరెడ్డి అవినాష్ రెడ్డి, ఎంపీటీసీ రాము, రెవెన్యూ సర్వేయర్ మురళి, సింగిల్‌విండో డైరెక్టర్ రాజేశ్వర్ రావు, సీఈవో అజయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

✦గోశాలకు కోడెల అప్పగింత

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్‌లోని రాజన్న గోశాలలోని కోడెలను మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన గోమాత గోశాలకు 20 కోడెలు. పెద్దవంగర మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన మహేశ్వరి గోశాలకు 20 కోడెలను అప్పగించారు. ఆలయ అధికారులు శ్రీనివాస్, నరసింహామూర్తి, శ్యామ్, శంకర్ తదితరులున్నారు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కోనరావుపేట: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి వేణుమాధవ్ అన్నారు. మండలంలోని నిజామాబాద్‌లో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. వివిధ పరీక్షుల నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఇంటి పరిసరాల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, హెల్త్ అసిస్టెంట్ సవాయిలాల్, ఏఎన్‌ఎం సరోజన, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలతో అధికారంలోకి..



వెంకట్రావుపల్లిలో పర్యటిస్తున్న మేడిపల్లి సత్యం



ఎల్లారెడ్డిపేట: ప్రచారం చేస్తున్న నాయకులు

బోయినపల్లి(చొప్పదండి): ఆరు గ్యారంటీ పథకాలతో ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని వెంకట్రావుపల్లిలో గడప గడపకూ కాంగ్రెస్ పల్లె పల్లెకు సత్యమన్న కార్యక్రమం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక మహిళలకు మహాలక్ష్మి, రైతులకు రైతుభరోసా, యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలు అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, జిల్లా నాయకులు కనుకయ్య, కట్ట లచ్చయ్య, భీంరెడ్డి మహేశ్‌రెడ్డి, పులి లక్ష్మీపతి, ఎంపీటీసీ శ్రీనివాస్, ఎల్లేశ్, హరికృష్ణ, మహేందర్, వంశీ, శ్రీనివాస్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, నాగరాజు, అజయ్, వెంకటేశ్, ఎండీ. రఫీ, నజీర్, లచ్చయ్య తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని జిల్లా అధికార ప్రతినిధి మిర్యాల్‌కార్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రామలక్ష్మణపల్లెలో గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్నాటకలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన విధంగానే ఆరు పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలు కుటుంబ పాలనకు చరమగీతం పాడాలన్నారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, గజ్జెల రాజు, సిద్ధారెడ్డి, రాంరెడ్డి, రాజిరెడ్డి, నవీన్, చంద్రమౌళి, అంజనేయులు, చంద్రయ్య, శేఖర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీలపై మహిళల నుంచి అనూహ్యమైన స్పందన వస్తోందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండలకేంద్రంలో ఇంటింటికీ గ్యారంటీకార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, నాయకులు బుచ్చాగౌడ్, పోచయ్య, బాబు, తిరుపతిగౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల బతుకుల్లో మార్పు

వీర్నపల్లి: మండలకేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో పార్టీకి ప్రజలు ఓట్లువేసి గెలిపిస్తేనే పేదల బతుకులు మారుతాయన్నారు. మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జోగుల మంజుల, సీనియర్ నాయకులు దేవనందం, కాంతయ్య, పాటి రాజం, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి



మోహన్‌కుమార్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): రైతులకు అందుబాటులో ఉంటూ, వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తానని రాచర్ల బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలుసాని మోహన్‌కుమార్ అన్నారు. మండలంలోని కోరుట్లపేటలో రైతులతో మంగళవారం సమావేశమయ్యారు. మోహన్‌కుమార్‌ను రైతులు, గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతలకు ప్రభుత్వపరంగా వచ్చే పథకాలను చేరవేస్తానన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తామని పేర్కొన్నారు. ఏఎంసీ డైరెక్టర్ తాడ ప్రతాప్‌రెడ్డి, ఉపసర్పంచ్ కరుణాకర్‌రావు, నాయకులు సుధాకర్‌రావు, కాంతారావు, తిరుపతిరావు, బాల్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

'అనుమతులు లేకుండా పట్టాలివ్వొద్దు'



రాస్తారోకో చేస్తున్న మండెపల్లి గ్రామస్తులు

తంగళ్లపల్లి(సిరిసిల్ల): తమ గ్రామంలోని భూముల్లో ఇతరులకు పట్టాలు ఇవ్వడం సరికాదని మండెపల్లి గ్రామస్తులు మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. గ్రామస్తులు మాట్లాడుతూ సర్వే నంబర్ 377లో ప్రభుత్వ భూమిని సర్వేచేసి హద్దులు నిర్ణయించాలని, తర్వాత ప్రభుత్వ కార్యాలయాలకు వాడుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా 377 సర్వే నంబర్‌లోని భూమిని ఎవరికీ పట్టాలివ్వొద్దన్నారు. అనంతరం ఎస్సై వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తుల రాస్తారోకో విరమింపజేశారు. అనంతరం తంగళ్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో వారు వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులకు మద్దతుగా సర్పంచ్, ఎంపీటీసీలు సంతకాలు చేశారు.

'హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం'



మాట్లాడుతున్న నాయకులు

వీర్నపల్లి : మండలంలోని బంజేరు గ్రామంలో దళిత కుటుంబాలతో ప్రజాసంఘాల నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు కొలపాక అనిల్, మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. ఈనెల 5న పోడు రైతులు, దళిత కుటుంబాలతో తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో విఫలమైందన్నారు. మండలంలో ఒక్క గ్రామానికి దళిత బంధు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుందని, వెంటనే అర్హులకు దళితబంధుతో పాటు ముడెకరాల భూమి ఇవ్వాలన్నారు. ప్రజాసంఘాల నాయకులు క్రాంతి, అనిల్, తుడుం గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు జీపీ భవనాలు ప్రారంభం

ముస్తాబాద్: మండలంలో పలు అభివృద్ధి పనులను బుధవారం ప్రారంభించనున్నట్లు ఎంపీపీ జనగామ శరత్‌రావు తెలిపారు. మొర్రాపూర్, సేవాలాల్‌తండా, తుర్కపల్లి, ఆవునూర్‌లో నూతన పంచాయతీ భవనాలను ప్రారంభిస్తామన్నారు. తెర్లుమద్దిలో ఆరోగ్య ఉపకేంద్రం భవనాన్నిప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ శ్రేణులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సమన్వయ కమిటీలో సీనియర్లకు దక్కని చోటు

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సోమవారం సమావేశం జరిగింది. బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, వేములవాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహారావు సమక్షంలో జరగగా ఎలాంటి వర్గాభేదాలు లేకుండా కలిసికట్టుగా పార్టీ అభ్యర్థి గెలుపునకు పనిచేయాలని సూచించారు. 17 గ్రామాల నుంచి ఆరుగురు సభ్యులతో సమన్వయ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. కానీ ఈ కమిటీలో ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందిన సీనియర్ నాయకులను కమిటీలో చేర్చకుండానే సమన్వయ కమిటీ ప్రకటించడంతో ఆ వర్గానికి చెందిన సీనియర్ నాయకుల్లో విభేదాలకు ఆజ్యం పోసినట్లు అవుతుందని మండలంలో చర్చ జరుగుతోంది. నిన్నటి వరకు రూరల్ బీఆర్‌ఎస్ పార్టీలో చెన్నమనేని, చల్మెడ వర్గం రెండు ఉండగా రెండ్రోజుల క్రితం ఎమ్మెల్యే రమేశ్‌బాబు నివాసంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ సమక్షంలో నియోజకవర్గ సీనియర్ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అందరూ కలిసికట్టుగా పని చేయాలని చెప్పారు. రూరల్ పరిధిలోని నాయకులతో ఏర్పాటు చేసిన నూతన కమిటీ సమావేశంతో మళ్లీ వర్గ విభేదాలు జరగనున్నట్లు తెలుస్తోంది. మంగళవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు నిర్వహించిన సమావేశానికి రూరల్ గ్రామాల నుంచి కమిటీలో ప్రాధాన్యం ఇవ్వని సీనియర్ నాయకులు సమావేశానికి దూరంగా ఉన్నట్లు సమాచారం.